క్లుప్తంగా

మద్యం అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు


అక్రమ మద్యం బాటిళ్లను చూపుతున్న సీఐ

వేంపల్లె : మద్యం అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వేంపల్లె సీఐ చాంద్ బాషా తెలిపారు. బుధవారం సీఐ ఆదేశాల మేరకు పోలీసులు అక్రమ మద్యం విక్రయాలపై దాడులు నిర్వహించారు. స్థానిక గండి రోడ్డులోని రంగారెడ్డి వద్ద ఉన్న అక్రమ మద్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. కార్యక్రమంలో పోలీసు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

రోడ్డు ఎత్తును తగ్గించి న్యాయం చేయాలి

వేంపల్లె : పట్టణంలో 72 అడుగుల రోడ్డు విస్తరణలో భాగంగా కడప, పులివెందుల, గండి రోడ్డులోని సీసీ రోడ్లు అధికారులు వేస్తున్నారు. అందులో భాగంగా ఎక్కువ హైట్‌లో రోడ్డు నిర్మాణాలు చేపట్టడంతో రోడ్డుకిరువైపులా ఉన్న వ్యాపార సముదాయాలు, నివాస గృహాలు చాలా దిగువలో ఉంటున్నాయని జెడ్పీటీసీ రవి కుమార్‌రెడ్డి దృష్టికి స్థానికులు తీసుకొచ్చారు. బుధవారం ఆర్‌అండ్‌బీ ఈఈ సిద్ధారెడ్డి, డీఈ చంద్రశేఖరరెడ్డి, ఏఈ వెంకటరమణలు స్థానికులను పిలిపించి పరిశీలించారు. వాణిజ్య సముదాయాలు, నివాస గృహాల యజమానులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు. దీనికి స్పందించిన అధికారులు రోడ్డుకు అనుకొని వస్తున్న డ్రైనేజీ కాలువ హైట్‌ను తగ్గిస్తామని తెలిపారు.

వైఎస్సార్ సీపీ యూత్ అధ్యక్షుడిగా సిద్దు

ముద్దనూరు : వైఎస్సార్‌సీపీ మండల యూత్ అధ్యక్షుడిగా మండలంలోని ఉప్పలూరు గ్రామానికి చెందిన సిద్దును నియమించారు. తనను మండల యూత్ అధ్యక్షుడిగా నియమించడానికి సహకరించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి తన వంతు పాటుపడుతానన్నారు.

పేదలందరికీ సంక్షేమ పథకాలు

ముద్దనూరు : రాష్ట్రంలోని పేదలందరికీ సంక్షేమపథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డితో కలసి మండలంలోని మంగపట్నం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌హన్ రెడ్డి రాష్ట్రంలో అర్హులైనవారందరికీ లబ్ధి చేకూర్చారని, సచివాలయ వ్యవస్థతో స్థానికంగానే సమస్యలు పరిష్కారమవుతున్నాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రసన్న లక్ష్మి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీలు నియామకం

ఎర్రగుంట్ల : ఏపీ ఎంఆర్‌పీఎస్ దండోర ఉద్యమాన్ని పునఃనిర్మాణం చేయడానికి అవసరమైన గ్రామ మండల నూతన కమిటీలను నియమించామని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ అన్నారు. బుధవారం పట్టణంలోని నూతన కమిటీ నియమాకం సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఏపీ ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడిగా రామాంజనేయులు, ఉపాధ్యాక్షులుగా రామయ్య, విజయకుమార్, ప్రధాన కార్యదర్శిగా పుల్లయ్య, ప్రచార కార్యదర్శిగా చంద్రఓబులేసు, నియోజకవర్గ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షుడు రఘురాంలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

సచివాలయాల వ్యవస్థతో మెరుగైన సేవలు


నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగు రూరల్ : మండలంలోని ఎస్.ఉప్పలపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లీనిక్ కేంద్రాలను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. గతంలో కుల ధృవీకరణ పత్రాలు, రేషన్‌కార్డులు కావాలన్న పట్టణాలకు వెళ్లి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగేవారన్నారు.

నేడు జగనన్న ప్రభుత్వంలో ప్రజలు తాము ఉన్న ప్రాంతాల్లోనే ఉండి సర్టిఫికేట్లు పొందవచ్చునన్నారు. గతంలో డ్వాక్రా సంఘాలకు, రైతులకు రుణమాఫీ చేస్తానన్న బాబు పూర్తిగా విస్మరించారన్నారు. అనంతరం ఆయన లబ్ధిదారులకు రూ.3 వేల పింఛన్ అందజేశారు. కార్యక్రమంలో హజ్ కమిటీ చైర్మన్ గౌస్‌లాజం, ఎంపీపీ హరిత, మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వైఎస్ జగన్

పులివెందుల టౌన్ : అవ్వతాతల సంక్షేమం కోసం పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రూ.3వేల పింఛన్‌ను తమ ఇంటి వద్దకే పంపిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డిలు తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పెంచిన పింఛన్లను వారు లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవ్వాతాతల సంక్షేమం కోసం ఇచ్చిన మాట ప్రకారం రూ.3వేలకు పింఛన్ పెంచారన్నారు. అలాగే స్థానిక 4వ వార్డులో కౌన్సిలర్, జేసీఎస్ కన్వీనర్ పార్నపల్లె కిశోర్ ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్ చిత్ర పటానికి వారు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ సంస్థ రాష్ట్ర డైరెక్టర్ అంబకపల్లె నారాయణస్వామి, వాణిజ్య విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగల వీరాంజనేయులు, మైనార్టీ నాయకులు నూరుల్లా, కౌన్సిలర్లు, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్, సచివాలయ కార్యదర్శులు, వలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ పింఛన్ పెంపుపై వృద్ధులు, వికలాంగులు, వితంతువులు హర్షం వ్యక్తం చేస్తున్నారని పులివెందుల ఎంపీపీ వరలక్ష్మి తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో వైఎస్సార్ పింఛన్ కానుకను ఆమె లబ్ధిదారులకు అందించి మాట్లాడారు. ఎంపీడీఓ వెంకటేష్, సర్పంచ్ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని నల్లగొండువారిపల్లెలో


జమ్మలమడుగులో పింఛన్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


చెన్నూరులో పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

వలంటీర్లు ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. దీంతో వృద్ధులు, వికలాంగులు జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ పింఛన్లు అందుకున్నారు.

చెన్నూరులో..

చెన్నూరు : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన వైఎస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేసి మాట్లాడారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలుకాని సంక్షేమ పథకాలను నేడు ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. గత ప్రభుత్వంలో 39 లక్షల మందికి పెన్షన్లు ఇస్తే నేడు రాష్ట్రవ్యాప్తంగా 66 లక్షల 34 వేల మందికి ఇస్తున్నారన్నారు. ముఖ్యమంత్రిని అవ్వతాతలు అక్కచెల్లెమ్మలు అన్న తమ్ముళ్లు మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జి.ఎస్.భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, నాయకులు ఉత్తమారెడ్డి, వైఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌వీఎస్ఆర్, మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ఆర్, టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు అల్లి శ్రీరామమూర్తి, రాష్ట్ర చిన్న పరిశ్రమల శాఖ డైరెక్టర్ చల్లా వెంకటసుబ్బారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : అవ్వతాతల కళ్లల్లో ఆనందం చూడటమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని వేంపల్లె జెడ్పీటీసీ ఎం.రవికుమార్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చంద్రఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రిలు తెలిపారు. బుధవారం స్థానిక వైఎస్సార్ ఉర్దూఘర్ షాదీఖానాలో వైఎస్సార్ పెన్షన్ పెంపు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు అర్హులైన లబ్ధిదారులకు రూ.2,750 నుంచి రూ.3వేలకు పెరిగిన పింఛన్ డబ్బులను పంపిణీ చేసి మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మళ్లీ పగ్గాలు చేపడుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నదే సీఎం జగన్ ఆశయమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దివిజ సంపతి, ఈఓపీఆర్డీ మల్లికార్జునరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ అసానయ్య, ఎంపీటీసీలు, వలంటీర్లు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : పింఛన్ల పెంపు హర్షణీయమని ఎంపీపీ రమాదేవి తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో పెంచిన పింఛన్లతోపాటు కొత్తగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండల వ్యాప్తంగా 5,132 పింఛన్లు అందిస్తుండగా.. ప్రస్తుతం కొత్తగా 95 పింఛన్లు మంజూరయ్యాయన్నారు. దీంతో 5227 పింఛన్లను అందిస్తున్నామన్నారు. వృద్ధులకు, వికలాంగులకు ఈ పింఛన్లు ఎంతో సహకారంగా ఉంటోందని.. వృద్ధాప్యంలో వారికి ప్రభుత్వం అందించే పింఛన్ ఆసరాగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సురేంద్రనాథ్, మండల యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ కడప పార్లమెంటరీ కన్వీనర్లు సారెడ్డి చంద్రశేఖరరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, లింగాల సింగిల్ విండో అధ్యక్షుడు ఎ.వి.శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు మల్లికార్జునరెడ్డి, సచివాలయ కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి, లింగాల బీసీ నాయకుడు జులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాయ సిబ్బంది పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు పెన్షన్ రూ. 3వేల వరకు పెంచుతామని హామీ ఇచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ మాటలను నిలబెట్టుకున్నాడని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పెంచిన రూ.3వేల పెన్షన్‌ను ఆయన మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ ఆధ్వర్యంలో పంపిణీ చేసి మాట్లాడారు. గతంలో టీడీపీ ప్రభుత్వం లబ్ధిదారులకు కేవలం ప్రతి నెల రూ.1000 మాత్రమే పంపిణీ చేసేదని అయితే ఎన్నికల మ్యానిఫెస్టోలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వస్తే రెండువేల రూపాయలు ఇస్తామని జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన తర్వాత టీడీపీ ప్రభుత్వం దానిని రెండు వేలు చేసి కేవలం రెండు నెలలు మాత్రమే పంపిణీ చేసిందన్నారు. అయితే ముఖ్యమంత్రి అవ్వతాతలకు, వికలాంగులకు వృద్ధులకు మా ప్రభుత్వం వస్తే మూడువేల వరకు పెంచుకుంటూ పోతామని ప్రకటించారు. దాని ప్రకారం అధికారంలోనికి రాగానే రెండువేల పెన్షన్‌ను రూ.2,250 చేశారు. అలా ప్రతి సంవత్సరం పెంచుకుంటూ ఇప్పుడు ప్రతి ఒక్కరికి మూడువేల పెన్షన్ అందిస్తున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి పథకాలు అమలు కాలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలన్నారు. ప్రస్తుతం చంద్రబాబునాయుడు అమలు కాని హామీలన్ని ఇస్తున్నారన్నారు. గతంలో 600 హామీలు ఇచ్చిన ఆయన కనీసం ఆరు హామీలను సైతం అమలు చేయలేకపోయాడన్నారు. కార్యక్రమంలో హస్త కళల అభివృద్ధి చైర్మన్ బడిగించల విజయలక్ష్మి, హజ్ కమిటీ చైర్మన్ గౌస్‌లాజం, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు సింగరయ్య, పోరెడ్డి రామలక్షుమ్మ, ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మార్బల్ శ్రీను, మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.


పులివెందులలో లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్


వేంపల్లెలో లబ్ధిదారులకు పింఛన్ అందిస్తున్న జెడ్పీటీసీ, మండల కన్వీనర్


లింగాలలో లబ్ధిదారులకు పింఛన్ అందిస్తున్న ఎంపీపీ రమాదేవి, తదితరులు


పులివెందుల లబ్ధిదారులకు పింఛన్ అందిస్తున్న ఎంపీపీ వరలక్ష్మి, తదితరులు


జమ్మలమడుగులో పింఛన్ల కోసం హాజరైన లబ్ధిదారులు

రేపు ప్రముఖ వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(ఇసీ గంగిరెడ్డి ఆసుపత్రి)లో శుక్రవారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రముఖ చర్మ వ్యాధుల వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్.సౌజన్య సోరియాసిస్, తామర, గజ్జి, ఫంగస్ ఇన్‌ఫెక్షన్, మొటిమలు, బొదులు, దద్దుర్లు, చుండ్రు, బొల్లి, పెదాలు, నోట్లో పొక్కులు, సలిపిరి, తల్లి(అమ్మవారు), సబ్యం (శోభి), మాగురు (మంగు), అలర్జీ, ఆనెలు, కాళ్ల పగులుట, పులిపిర్లు, పేను కోరుకుట, జుట్టు వ్రాలుట, గోర్లు పుచ్చుట, ముఖం మీద మచ్చలు, చర్మంపై టీబీ, మచ్చలు, కుష్టు, ఇతర చర్మ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. చెవి, ముక్కు, గొంతు వ్యాధుల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ వడ్లతల ప్రతాప్‌రెడ్డి చెవిలో చీము కారుట, చెవి నొప్పి, చెవిలో శబ్దములు, చెవిలో కర్ణభేరికి రంధ్రం, చెవిటి మిషన్లు అమర్చడం, చెవిలో బలపాలు, పూసలు తీయుట, ముక్కు దూలం సరిచేయుట, అలర్జీ, సైనుసైటిస్, ముక్కులో రక్తం కారుటకు, ముక్కులో బలపాలు, పూసలు తీయుట, ముక్కులో గడ్డలకు, ఎండోస్కోపి సైనస్ సర్జరీ, గొంతులో గడ్డలకు శస్త్ర చికిత్స, స్వర పేటికలో లోపాలకు చికిత్స, గొంతులో ఇరుక్కుపోయిన చేప ముల్లులు, నాణేలు తీయుట, గొంతులో ఇన్ఫెక్షన్‌కు మాటలు రానివారికి చికిత్స, తలనొప్పి, తల తిరుగుట చికిత్స, చెవి, ముక్కు, గొంతునకు సంబంధించిన అనేక సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

మత్స్యకారులకు టీవీఎస్ మోపెడ్లు పంపిణీ

చెన్నూరు : స్థానిక బెస్త కాలనీకి చెందిన ఐదు మంది మత్స్యకారులకు బుధవారం టీవీఎస్ మోపెడ్లను ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పంపిణీ చేసి మాట్లాడారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా రూ.75 వేల విలువ చేసే టీవీఎస్ మోపెడ్ వాహనాన్ని 40 శాతం సబ్సిడీతో మత్స్యకారులకు ఇస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జీఎస్ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ తుంగ చంద్రశేఖర్ యాదవ్, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు వెంకటరమణ, మత్స్య అభివృద్ధి అధికారి కిరణ్‌కుమార్, గ్రామమత్స్య సహాయకురాలు మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.


మత్స్యకారులకు వాహనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

బీటెక్ రవి అసత్య ఆరోపణలు మానుకో


జేసీఎస్ పట్టణ కన్వీనర్ పార్నపల్లె కిశోర్

పులివెందుల : సొంతూరు అంటే ప్రేమ.. ప్రజలంటే విపరీతమైన అభిమానం... అదే ప్రేమతో అభివృద్ధిని వైఎస్ కుటుంబం పరుగులు పెట్టిస్తుంటే.. టీడీపీ నాయకులు బీటెక్ రవి తన ఉనికి కోసం నీచ రాజకీయాలు, అసత్య ఆరోపణలు చేస్తున్నారని జేసీఎస్ పట్టణ ఇన్‌చార్జి పార్నపల్లె కిశోర్ తెలిపారు. బుధవారం పులివెందులలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే ప్రజలు గుర్తుకు వచ్చినట్లు సవతి తల్లి ప్రేమ చూపిస్తూ రోజుకో నాటకాలు ఆడుతూ పిట్టల దొర వేషాలు వేస్తున్నారన్నారు. నగరం అభివృద్ధి చెందాలన్నా, పరిశ్రమలు ముందుకు రావాలన్నా మొదటగా ఊరులో వసతులు ఉండాలని.. ఆ పరిశ్రమలలో పనిచేయడానికి వచ్చే ఉద్యోగస్తుల పిల్లలకు, కుటుంబాలకు ఊర్లో అన్ని వసతులు ఉండాలన్న ఆలోచనతో సీఎం వైఎస్ జగన్, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలు పులివెందులను సుందరంగా అన్ని వసతులతో కూడిన అభివృద్ధి చేస్తుంటే.. మరోవైపు ఊరి ప్రజలకు అభివృద్ధి అవసరంలేదని.. వసతుల అవసరం ఏమి ఉందని పులివెందుల ప్రజలను ఎగతాళిగా మాట్లాడుతూ రాజకీయంగా పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారన్నారు. ఆర్టీసీ లాంటి మహా భవంతులు సుందరంగా ఉండటానికి, వెంటిలేటర్ రావడానికి శ్లాబ్‌పై డోమ్ టిక్కాల జీ వాడటం జరిగిందని.. డోమ్ మరియు ఫిల్లర్ కలిసే చోట కొంత లీకేజీ జరగడం మామూలేనని.. దాన్ని కూడా రాజకీయంగా వాడుకోవాలని చూడటం సిగ్గు చేటు అన్నారు. నీకు నిజంగా ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే అనాడు హౌసింగ్ సంబంధించిన స్థలంపై హైకోర్టులో మీరే కేసు వేసిన మాట వాస్తవం కాదా.. పెరిగిన ధరలవల్ల ప్రజలపై పడిన భారానికి కారణం మీరు కాదా అని ప్రశ్నించారు. ఎర్రబల్లెకు నీరు వస్తే ఉలిమెల్ల, రాణితోపు బోటింగ్‌కు పూడిక ఏర్పడుతుందని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలు కచ్చితంగా తగిన సమాధా నం చెబుతారన్నారు. జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక చొరవ తీసుకున్న ఘనత ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిదేనన్నారు.

నిర్లక్ష్యం వహించొద్దు

పులివెందుల టౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని ప్రాంతాలలో వీధిలైట్ల నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యం వహించొద్దని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి అధ్యక్షతన నీటి సరఫరా సిబ్బంది, వీధిలైట్ల నిర్వహణ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ వీధిలైట్లు ఎక్కడ అవసరమో గుర్తించి ఆ ఏరియా కౌన్సిలర్‌కు తెలిపి లైట్లు బిగించాలన్నారు. వీధిలైట్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

మనం ఆరోగ్యంగా ఉంటే లక్షాధికారులమే

పులివెందుల టౌన్ : ప్రతి విద్యార్థిని ఆరోగ్యంగా ఉంటూ ఉన్నత చదువులు చదవాలని కళాశాల ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్య తెలిపారు. వైఎస్‌వీఆర్ఎం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం స్నేహిత అమృతహస్తం సేవా సమితి ఆధ్వర్యంలో బాలికల ఆరోగ్యమే–భవిష్యత్ తల్లుల ఆరోగ్యం అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్నేహిత అమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త

పులివెందుల టౌన్ : అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు సంపద వంటి సమస్త హక్కులు నిరాకరించిన దేశంలో అనాటి సమాజపు కట్టుబాట్లను, బ్రాహ్మణ వాద సంప్రదాయాలను, అధిపత్య వర్గాలను దిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే నిలిచిన గొప్ప సంఘ సంస్కర్త అని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తెలిపారు. బుధవారం స్థానిక పాత ఎమ్మెల్యే ఆఫీస్‌లో జేసీఎస్ ఇన్‌చార్జి చంద్రమౌళి ఆధ్వర్యంలో ఆయన సావిత్రి భాయి పూలే చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. సావిత్రిబాయి పూలే భర్తతో కలిసి మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. సత్య సోధక్ సమాజ్ అనే సామాజిక, ఆధ్యాత్మిక సంస్థను ప్రారంభించి సత్యసోధన కోసం ఉద్యమాన్ని నడిపారన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నారాయణస్వామి, కౌన్సిలర్లు, మహిళా కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా ఎంఈఓ–2 వేంకటేశ్వర్లు, పాఠశాల హెచ్ఎం రామాంజనేయరెడ్డిలు పాల్గొని ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాలులర్పించారు. అనంతరం జేవీవీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

సింహాద్రిపురంలో

సింహాద్రిపురం : స్థానిక స్కూలు కాంప్లెక్స్ పరిధిలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి సావిత్రిభాయి పూలే చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పంచారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే గురించి వివరిస్తూ అసమానతలను సమాజంలో దిక్కార స్వరంతో రూపుమాపడం కోసం కృషి చేశారు. అట్టడుగు వర్గాల జీవితాలలో విజ్ఞానాన్ని నింపడానికి సర్వస్వం త్యాగం చసిన దంపతులు జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


పులివెందులలో పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్


సింహాద్రిపురంలో సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

ఎల్ఐసీలో రిక్రూట్‌మెంట్ వెంటనే చేపట్టాలి

జమ్మలమడుగు : జీవిత బీమా సంస్థలో కొన్ని సంవత్సరాలు రిక్రూట్‌మెంట్ చేయకపోవడంతో చాలా ఖాళీలు ఎర్పడ్డాయి. వాటిని వెంటనే భర్తీచేయాలని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ యూనియన్ నాయకులు బుధవారం స్థానిక కార్యాలయంలో నిసన వ్యక్తం చేసి మాట్లాడారు. వివిధ సంఘాలకు చెందిన యూనియన్ నాయకులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పెన్షన్ స్కీంలో కేవలం జీతంలో పదిశాతం మేరకు కటింగ్ చేస్తున్నారని దానిని 14 శాతానికి పెంచాలన్నారు. సరైన రిక్రూట్‌మెంట్ లేకపోవడంతో ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులపై ఎక్కువ పనిభారం పడుతోందన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు ఒక వరం

పులివెందుల టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు ఒక వరమని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తెలిపారు. బుధవారం భాకరాపురంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో రెండవ విడత జగనన్న ఆరోగ్య కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రతి కుటుంబంలో ఏ వ్యక్తికి వైద్యం ఆర్థిక భారం కాకూడదని ఇంటివద్దకే వైద్య సేవలు అందేటట్లు చేశారన్నారు. మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఆరోగ్య భరోసా అన్నారు. రోగులకు మందులను ఉచితంగా అందించారు. మున్సిపల్ కమిషనర్ పి.జగన్నాథ్, వైద్యాధికారి శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.


కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఎం.హర్షవర్ధన్‌రెడ్డి

జమ్మలమడుగు అసెంబ్లీ మండల కమిటీలు నియామకం

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గంలోని మండలాలకు కమిటీలను నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. జమ్మలమడుగు మండల పార్టీ కమిటీ అధ్యక్షుడిగా వి.విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా జి. వెంకటనారాయణ, బి.శశికళ, ప్రధాన కార్యదర్శులుగా పి.లక్ష్మి, శింగనమల అంజి, వై.అయ్యవారు, కోశాధికారిగా ఎస్. శ్రీనివాసులు, కార్యదర్శులుగా ప్రతాప్‌రెడ్డి, పొన్నతోట రాధ, ఎన్.బాలగుర్రప్ప, సి.లక్ష్మీదేవి, సభ్యులుగా యు. గోపాల్‌రెడ్డి, ఆర్.చలపతి, టీకే లక్ష్మీదేవి, వై.నాగమ్మ, జి.చౌడప్ప, ఎం.తానానాయక్, జి.వెంకట, డి. గురుప్రతాప్, ఎం.పెద్ద ఓబుల్‌రెడ్డి, జి.శివాంజనేయరెడ్డి, బి.మహేష్, వై.మురళీ, కె.చిన్నఓబయ్య, పి. శివారెడ్డి, ఆర్.యోబు, చంద్ర సుధీర్‌లను నియమించారు.

- జమ్మలమడుగు మున్సిపల్ పార్టీ కమిటీ అధ్యక్షుడిగా పోరెడ్డి మహేష్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం.నాగరాజు, ఎం.సింగరయ్య, ప్రధాన కార్యదర్శులుగా పోచిరెడ్డి, డి.ఫయాజ్‌బాషా, యు. గురుమోహన్‌రెడ్డి, కోశాధికారిగా సి.లక్షుమయ్య, కార్యదర్శులుగా హెచ్.గౌరీనాథ్, డి.చంద్రకుమారి, కె.ఉమాదేవి, కె.ఉమాదేవి, సభ్యులుగా కె.సంగీత, పి.రాజు, సి.రజిని, జీవి లక్ష్మీదేవి, ఎన్. అరుణకుమారి, కె.శశికళ, గోపిరెడ్డి శివ, ఎం.ప్రదీప్‌రెడ్డి, ఆకులబాబు, ఎం.ఎం.సుబ్బారావు, బి. రాజు, కె.గంగాధర్, డి.కుల్లాయి బాషా, జి.మాలిక్, జి.మధుసూదన్‌రెడ్డి, కె.శ్రీధర్‌లను నియమించారు.
- కొండాపురం మండల పార్టీ కమిటీ అధ్యక్షుడిగా జగదీశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం.మాధవి, జి.ఆదిలక్షుమ్మ, ప్రధాన కార్యదర్శులుగా వి.భార్గవి, ఎస్.శ్రీరామగంటురెడ్డి, పి.మేరి, కోశాధికారిగా వి.జగదీశ్వర్‌రెడ్డి, కార్యదర్శులుగా పి.పెద్దయ్య, ఏ.సుదర్శన్‌రెడ్డి, జి.హరయాణమ్మ, ఎం.ప్రమీల, సభ్యులుగా అమర్‌నాథ్‌రెడ్డి, టి.లక్ష్మీనరసమ్మ, ఎం.నాగలక్షుమ్మ, నీలకంఠ, టి.త్రివేణి, ఎం. రహమతుల్లా, ఏ.సత్యనారాయణ, ఎస్.సునీత, ఎం.మహిపాల్, పి.మేరి, శ్రీరాముల నాయుడు, పెద్దక్క, రామాంజనేయులు నాయక్, కె.ఓబులపతి, జి.ఆదిలక్షుమ్మ, పీవీ కులశేఖర్‌రెడ్డిలను నియమించారు.
- ముద్దనూరు మండల పార్టీ కమిటీ అధ్యక్షుడిగా ఎస్. శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎస్. ఖదీర్‌బాషా, సి.సుమంత్ యాదవ్, ప్రధాన కార్యదర్శులుగా యు.రఘురామిరెడ్డి, ఆకుల రవి కుమార్, సి.లక్ష్మినారాయణరెడ్డి, కోశాధికారిగా తోటి సునీల్, కార్యదర్శులుగా రాజేశ్వరి, పి.సూర్యాంద్రాయణరెడ్డి, ఎస్.వీరమ్మ, పి.రేణుక, సభ్యులుగా జేడీ ఇంద్రాణి, వై.జయరామ్ నాయుడు, బి.రామకృష్ణ, వి.భాస్కర్ రెడ్డి, కె.శ్రీకాంత్‌రెడ్డి, ఏ.పరమేశ్వరరెడ్డి, వి.పక్కీరప్ప, కె. ఓబయ్య, కె.శ్రీనివాసులు, బి.ప్రసన్న లక్ష్మి, బి.వరప్రసన్న, జి.విజయలక్ష్మి, ఎన్.దస్తగిరి, ఏ.భాగ్యలక్ష్మి, వి.శివశంకర్‌రెడ్డి, ఎస్.శివారెడ్డిలను నియమించారు.
- పెద్దముడియం మండల పార్టీ కమిటీ అధ్యక్షుడిగా సి.కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా పి.లక్ష్మీరెడ్డి, కె. వెంకటన్న, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.సుదాకర్ రెడ్డి, చౌడయ్య, పి.యోబు, కోశాధికారిగా ఎం. సుదీర్‌రెడ్డి, కార్యదర్శులుగా వై.శివశంకర్‌రెడ్డి, ఎస్.నజీర్‌బాషా, కె.బలరామనాయుడు, కె.ప్రసాద్‌రెడ్డి, సభ్యులుగా పి.శ్రీకాంత్‌రెడ్డి, డి.మాధవి, వి.శివమ్మ, పి.సుగుణమ్మ, ఏ.రాజేశ్వరి, మార్తమ్మ, మల్లేశ్వరి, పి. సురేష్ రెడ్డి,ఆర్. లక్ష్మీదేవి, వి.లక్ష్మీదేవి, కెఎల్ ఈశ్వర్‌రెడ్డి, ఏ.రాజేశ్వరి, హెచ్.ఓబులమ్మ, ఎం. రామచంద్రారెడ్డి, సి.తులశమ్మ, బి.లక్ష్మి నరసమ్మలను నియమించారు.
- యర్రగుంట్ల మున్సిపల్ పార్టీ కమిటీ అధ్యక్షుడిగా ఎం.హర్షవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా జె.చెన్నకృడ్డి, డి.శ్రావణి, ప్రధాన కార్యదర్శులుగా జి.మల్లికార్జున రెడ్డి, పి.గుర్రమ్మ, హరికృ కోశాధికారిగా ఎస్.లక్ష్మానంద, కార్యదర్శులుగా బి.దివాకర్‌రెడ్డి, బి.ఉమాదేవి, ఎస్.నజీర్‌బాషా, ఎన్. శ్రావణి, సభ్యులుగా ఎం.దయానంద్, డి.సునీల్, సందీప్ కుమార్‌రెడ్డి, బి.నారాయణమ్మ, చంద్రకళ, పి.రమణమ్మ, సి.ప్రసాద్ రెడ్డి, రామసుబ్బయ్య, వై.మహమ్మద్, వి.తులశయ్య, ఏ.బాబు, ఎస్.గౌస్, ఎం.కాంతమ్మ, ఎస్. షమీమ్, హెచ్ శ్రీనాథ్, సురేష్‌బాబులను నియమించారు.
- యర్రగుంట్ల మండల పార్టీ కమిటీ అధ్యక్షుడిగా జి.శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా తీట్ల సుజానమ్మ, పి.సూర్యుడు, ప్రధాన కార్యదర్శులుగా సి.అరుణావతమ్మ, యు.విష్ణువర్ధన్‌రెడ్డి, ఎం.మోహన్ రెడ్డి, కోశాధికారిగా ఐ.నారపరెడ్డి, కార్యదర్శులుగా ఎం.ధనలక్ష్మి, కె.అజయ్ వీరారెడ్డి, జి.నాగేంద్ర,పి.నాగరాజు, సభ్యులుగా ఓ.రామలింగారెడ్డి, ఆర్.జయలత, ఇ.నాగేశ్వరమ్మ, ఎం.రామదాసు, కె.నిర్మల, పి.వెంకటేష్, పి. విజయ్‌కుమార్, ఎస్.విజయలక్ష్మి, ఆర్.లక్ష్మీదేవి, ఎల్.ఉమాదేవి, ఎన్.అనురాధ, యు.సుబ్బయ్య, ఎస్. సుజన, ఎం.విజయ చంద్ర, సి.సురేఖ, జి.సుబ్బలతలను నియమించారు.